# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

బుధవారం | 30 | జూలై | 2025 | పేజీలు: 6


## ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద ఉధృతి




వివరాలు మెయిన్‌లో...

### దసరా ఉత్సవాల విజయవంతానికి

# ప్రణాళికలు రూపొందిస్తున్నాం

- ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయం కీలకం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు



2 లో



### రైతుల సాధికారతకు

# కేంద్రం పలు చర్యలు

- ఎంపీ కేశినేని శివనాథ్

వివరాలు మెయిన్ లో

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, మార్కెట్ అవకాశాలను విస్తరించేందుకు, మహిళా రైతుల పాత్రను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం '10 వేల రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థాపన మరియు ప్రోత్సాహం' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 10 వేల రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నమోదు కాగా, 5,694 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఈక్విటీ గ్రాంట్ మంజూరైంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 227 ఎఫ్.పి.వోలు లబ్ధి పొందాయని లోక్ సభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖితపూర్వకంగా బదులిచ్చారు.

# మండలి వెంకట కృష్ణారావు శత జయంతి చిహ్నం ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్

4 లో

చిహ్నంలో దివిసీమ ఉప్పెన సహాయక చర్యలు, ప్రపంచ తెలుగు మహాసభలకు స్థానం

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును అభినందించిన రఘురామ




# పారిశ్రామికవేత్తలూ మార్గదర్శులుగా ముందుకు రండి



3 లో

# ఏకేటిపి విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన



**విజయవాడ సెంట్రల్, జూలై 29 (మనం న్యూస్):** ఏపీలో డ్రగ్స్ నియంత్రణ కోసం పనిచేస్తున్న ఈగల్ టీం ఈ రోజు విజయవాడ సత్యనారాయణపురంలో ఏకేటిపి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ తీసుకుంటే వచ్చే అనర్థాలపై క్షుణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎసిపి కిరణ్ కుమార్ మాట్టాడుతూ డ్రగ్స్ వద్దు స్కిల్ ముద్దు అంటూ డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా చూడాలన్నదే ధ్యేయంగా మనం ముందుకు వెళ్లాలి అని అన్నారు.. గవర్నమెంట్ స్కూల్స్ , కాలేజీలలో ఈగల్ టీం అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. తల్లి దండ్రుల మీటింగ్ అప్పుడు తల్లిదండ్రులకు డ్రగ్స్ తీసుకుంటే వచ్చే అనర్థాలపై అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు తెలియజేయాలని కోరారు.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు డ్రగ్స్ తీసుకుంటే వచ్చే అనర్థాలపై విద్యార్థి, విద్యార్థులకు అవగాహన పెంచాలని అన్నారు.. డ్రగ్స్ వద్దు బ్రో... అంటూ విద్యార్థిని,విద్యార్థులు నినాదం చేశారు.

# ఆటో కార్మికుల సమస్యలపైన సిఐటియు ధర్నా




**విజయవాడ సెంట్రల్, జూలై 29 (మనం న్యూస్):** ఆటో కార్మికులపై వేస్తున్న భారీ జరిమానాలను రద్దు చేయాలని, ఒలా ఊబర్ వంటి యాప్ లలో కమీషన్ పెంచాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అనంతరం దుర్గారావు మీడియాతో మాట్లాడుతూ విదేశీ యాప్ లు ఓలా ఊబర్ లను తీసుకువచ్చి డ్రైవర్ల ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. అంతే కాకుండా ఆటో మోటార్ కార్మికులపై వేలాది భారాలు వేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. సంవత్సరానికి ఒకసారి బ్రేక్ చేయించుకోవాలని నిర్ణయించడం దుర్మార్గమని తద్వారా ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. ఆటో కార్మికులను రోడ్డు పాలు చేసేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయని మండిపడ్డారు. వెంటనే ఫైన్ లు రద్దు చేయాలని ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# వైసిపి ఆధ్వర్యంలో ధర్నా




**విజయవాడ సెంట్రల్, జూలై 29 (మనం న్యూస్):** కారు చౌకగా ఆర్టీసీ స్థలాలను లులు మాల్కు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నా చౌక్లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లాది విష్ణు నేతృత్వంలో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వం ఒక విధమైన ప్రణాళిక లేకుండా, ఎలాంటి పారదర్శకత లేకుండా కారు చౌకగా భూములను కేటాయిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలన్నీ కొందరికి మేలు చేసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. గవర్నర్పేటలో ఆర్టీసీకి చెందిన 4 ఎకరాల 15 సెంట్ల భూమిని లులు మాల్కి అప్పగించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఇలాంటి కంపెనీలు కారణం గా చిన్న, సన్నకారు వ్యాపారులు రోడ్డున పడతారని తెలిపారు. సంపద సృష్టి అంటే ఇదేనా? అని ప్రశ్నించిన మల్లాది, గతంలో టీడీపీ పాలనలో అమరావతిలో ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిందని, ఇప్పుడు అదే తరహాలో భూములు కాజేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు తుంగలో తొక్కుతూ భూములు కేటాయించడం సరికాదన్నారు.

# 8 లక్షల ఎల్. ఓ. సీ అందజేత

**విజయవాడ పశ్చిమ, జూలై 29 (మనం న్యూస్):** 50 వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన బాలుడు గొల్తి హేమ సాయి (13 ) కు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,కూటమి నేతలతో కలిసి ఎల్ .ఓ. సీ ను అందజేశారు.. చిన్నారి హేమ సాయి పుట్టుకతో హృద్రోగం తో బాధపడుతున్నాడు. తనకి గుండె వాల్వ్ రీప్లేస్మెంట్ సర్జరీ చేయాలని వైద్యులు తెలపడంతో బీజేపీ నాయకులు అవ్వారు బుల్లబ్బాయి ఎల్. ఓ .సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తుచేశారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన రూ 8 లక్షల 2 వేల ఎల్. ఓ. సీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు.. త్వరితగతిన ఎల్. ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా కు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు కొప్పుల గంగాధర్, మైలవరపు కృష్ణ, అవ్వారు బుల్లబ్బాయి, భాను, గణేష్ ,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, లక్ష్మి ప్రసన్న, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామా టిడిపి

- **గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**ఉంగుటూరు, జూలై 29 (మనం న్యూస్):** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల కు టిడిపి చిరునామాగా మారిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ గత 14 నెలలుగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో పాటు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసిన సంగతి గుర్తు చేశారు. వచ్చే నెల నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. కులమత రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. పది రోజుల క్రితం గన్నవరం నియోజకవర్గంలోని కాలువ కింద గ్రామాల్లో సాగునీటి ఎద్దడి తలెత్తగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఏలూరు కాల్వకు గరిష్ట పరిమాణంలో నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు ఎరువుల కొరత నివారించేందుకు ఇప్పటికే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసిన సంగతి గుర్తు చేశారు. ఎక్కడైనా ఎరువుల కొరత ఉంటే తనకు తెలియచేయాలనీ, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. గన్నవరం, బాపులపాడు మండలాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు కాగా విజయవాడ రూరల్, ఉంగుటూరు మండలాల్లోనూ అనువైన ప్రాంతాలను గుర్తించి మినీ పారిశ్రామికవాడలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేల మంది ఉద్యోగాలు కల్పిస్తానన్న ఎన్నికల హామీని నిలబెట్టుకుంటానని, ఇంకా ఎక్కువ మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకున్న యార్లగడ్డ వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, సెక్రటరీ కుందేటి చందు, గ్రామ అధ్యక్షులు సాల్మాన్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ అరికట్ల రవి కుమార్,పాల్గొన్నారు.



# ఆకునూరులో సుపరిపాలన తొలి అడుగు

**ఉయ్యూరు జులై 29 (మనం న్యూస్):** ఇంటింటికి వెళ్ళి ప్రభుతం అమలు చేసిన పథకాలును, ప్రభుత్వ చేసిన అభివృధి పనులను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వెలగపూడి వెంకన్న, సర్పంచ్ గోలీ వసంత కుమార్ ,తోట కిరణ్, స్టాన్లీ, తోట శ్రీను ,సువర్ణ , అఖిల్ ,సల్మాన్ రాజు , కోడె హరీష్ గారు,తుమ్మలచర్ల, హరీషబాబీ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

**విజయవాడ సెంట్రల్, జూలై 29 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని.. ఎంతమంది నగరానికి వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణకు 24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఈ కంట్రోల్ రూమ్లో ఉంటారన్నారు. ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక లక్ష కుంకుమార్చన, చండీహోమం తదితర విశేష పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. భక్తులకు కల్పించిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం, పారిశుద్ధ్యం, తాగునీరు.. ఇలా ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టనున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ నేపథ్యంలో అవసరం మేరకు ఇతర జిల్లాల సిబ్బంది సేవలను కూడా వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమన్వయ శాఖల అధికారుల కీలక భాగస్వామ్యంతో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని, సెప్టెంబర్ 20 నాటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి, సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## డ్రోన్లు, సీసీ కెమెరాలతో పటిష్ట పర్యవేక్షణ. సీపీ రాజశేఖరబాబు

గతేడాది దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, ఆ సమయంలో గుర్తించిన చిన్నచిన్న లోపాలను సరిదిద్ది ఈ ఏడాది కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గట్టి ఏర్పాట్లు చేసి విజయవంతం చేయనున్నట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. గతేడాది మూడు నాలుగు డ్రోన్లు మాత్రమే ఉన్నాయని.. ఈసారి 42 డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో దాదాపు అయిదు వేల సీసీ కెమెరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ-డిప్లాయ్మెంట్ యాప్తో పాటు అస్త్రం ట్రాఫిక్ మేనేజ్మెంట్ యాప్ వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ పరంగా ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్ కూడా జరగనున్న నేపథ్యంలో వచ్చే 50 రోజులుపాటు సమన్వయ సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయనున్నట్లు రాజశేఖరబాబు తెలిపారు.

## అత్యంత వైభవంగా నిర్వహిస్తాం: ఈవో శీనా నాయక్

ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాలు, కలెక్టర్ వారి నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్ తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవాల నిర్వహణకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి కృషిచేయనున్నట్లు శీనా నాయక్ పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ స్థానాచార్యులు వి.శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్ సర్వేలన్స్ తో కాలువలోని వ్యర్థాలను పరిశుభ్రపరచండి

- **విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ, జూలై 29 (మనం న్యూస్):** డ్రోన్ సర్వేలన్స్ తో కాలువలోని వ్యర్థాలను పరిశుభ్రపరచండి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం, బి ఆర్ టి ఎస్ రోడ్, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, శివరావు స్ట్రీట్, హెచ్ బి కాలనీ, ప్రియదర్శిని కాలనీ, క్రాంబే రోడ్డు ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బందర్, రైవస్, ఏలూరు, బుడమేరు కాలువలో పేరుకుపోయిన వ్యర్థలను డ్రోన్లతో సర్వేలను చేయించి గుర్రపుడెక్కలతో, వ్యర్థాలతో నిండి ఉన్న చోట పరిశుభ్రపరచి, కాలువలో నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఇంటింటికి వ్యర్థల సేకరణ కచ్చితంగా జరగాలని, వర్షాకాలం దృశ్య నగరంలో దోమల వలన వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు యాంటీ లార్వే ఆపరేషన్లు కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీలో గల అన్న క్యాంటీన్ ను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్న క్యాంటీన్లో నుండి వచ్చే వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని, త్రాగునీటి, వాడుకనీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యత సమయపాలన కచ్చితంగా ఉండాలని, నోడల్ ఆఫీసర్లు నిత్యం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- **ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ సెంట్రల్, జూలై 29 (మనం న్యూస్):** మంగళవారం సాయంత్రం సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ట్రాన్స్ కో డిఇ, ఎడిఇ, ఎఇ లతో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ స్కీం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ సదుపాయం, తక్కువ వడ్డీతో బ్యాంకు నుండి రుణం పొందే అవకాశం కనిపిస్తుందని అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు 96వేల ఇల్లు ఉన్నాయని వీరందరికీ కూడా విద్యుత్ శాఖ సిబ్బంది, సోషల్ వర్కర్లు, తెలుగుదేశం పార్టీ క్యాడర్, స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సభ్యులు సమన్వయం చేసుకొని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు సుమారు 3 కిలో వాట్ సోలార్ రూట్ ఆఫ్ ఏర్పాటుకు 2 లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఖర్చు అవుతుందని, దీనిలో ప్రభుత్వం 78వేలు సబ్సిడీ కింద భరిస్తుందని ఈ సోలార్ రూట్ ఆఫ్ కు సబ్సిడీ పోను అయ్యే మొత్తాన్ని బ్యాంక్ లోన్ రూపంలో ఇస్తుందని తెలియజేశారు. సుమారు నెలకు 1300 రూపాయలు ఇఎంఐ ఒకొక్క ఇంటి యజమానికి పడుతుందని ఇది వారి నెలసరి విద్యుత్ బిల్లుతో సమానమని తెలియజేశారు. తద్వారా పథకాలకి అన్ని ప్రభుత్వ పథకాలకు కరెంట్ బిల్లు లేకపోవడం వల్ల అర్హులు అవుతారని తెలియజేసారు.

# పారిశ్రామికవేత్తలూ మార్గదర్శులుగా ముందుకు రండి



- **బంగారు కుంటుంబాలకు చేయూతను అందించండి**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ సెంట్రల్, జూలై 29(మనం న్యూస్):** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అడుగులు వేస్తూ స్వర్ణాంధ్ర సాకారం దిశగా ప్రవేశపెట్టిన పీ4 లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు మార్గదర్శులుగా భాగస్వాములై బంగారు కుంటుంబాలకు చేయూతను అందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. 2025 మే 26 నుండి జూలై 28 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 1148 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలలో ఇప్పటికే 1113 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించగా మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన గడువుకు ముందే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015-20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020-23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023-27) కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే ప్రోత్సాహకాలలో భాగంగా 39 క్లెయిమ్లకు రూ. 3 కోట్లు మేర ప్రతిపాదనలను తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. క్లెయిమ్లను పెండిరగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమాన్ని(పిఎంఇజిపి) జిల్లాలో వేగవంతం చేయాలని నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకుల నుండి ఋణాలను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ను ఆదేశించారు. పీఎంఈజీపీ ద్వారా ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణ మంజూరు జరిగిన యూనిట్లు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని, పీఎం విశ్వకర్మ దరఖాస్తులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహ పరిశ్రమలను పొత్సహించేందుకు ఉద్దేశించిన రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మన్స్ (ర్యాంప్) కార్యక్రమంపై అవగాహన కల్పించేలా జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. సాంబయ్య, ఎల్డిఎం కె. ప్రియాంక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ పి. శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎ.వి. శంకర్రావు, జిల్లా భూగర్భజల అధికారి ఎన్ నాగమల్లేశ్వరరావు, కమిటీ సభ్యులు డి. నిర్మల, ఎం కిశోర్, డా. ఎం. సుదర్శన్ ఉన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ సెంట్రల్ జూలై 29 (మనం న్యూస్):** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సంఘాల నాయకులు మాట్లాడుతూ కాలం చెల్లిన ఫోన్లతో లబ్ధిదారుల వివరాలు ఈ కేవైసీ నమోదు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ ఫోన్లను ఆగస్టు 4వ తేదీన అధికారులకు వెనక్కి తిరిగి ఇస్తామన్నారు. వాటి స్థానంలో 5జి ఫోన్లను ఇవ్వాలని కోరుతున్నామన్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదుకు ఒకే యాప్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై తక్షణమే జీవో జారీ చేయాలన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలలో సమ్మె కాలంలో ఇస్తామన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




# చెత్తబుట్టల పంపిణీ




**హనుమాన్ జంక్షన్, జూలై 29 ( మనం న్యూస్):** హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి వికలాంగుల పాటశాల కు మంగళవారం ఉదయం డస్ట్ బిన్ లను ఆశాజ్యోతి ఫౌండర్ మరీదు వెంకట స్వామి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జే. వి. వి, సత్యన్నారాయణ,నారగాని కొండలరావు,వడ్డి రాజేశ్వరరావు,కూరేళ్ళ సుబ్బాచారి, చెక్కా సుబ్బారావు , గోళ్ళ మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 200 మంది పేదలకు అన్న వితరణ

**హనుమాన్ జంక్షన్, జూలై 29 ( మనం న్యూస్ ):** శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం పురస్కరించుకొని 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణకు గావించారు. ఈ అన్నదాన వితరణకు పి.సందీప్ దివిజ వడల చిరంజీవి హన్విక యూఎస్ఎ వీరు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ పితాని తారకేశ్వరరావు , వేమూరి శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.



# దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి




- **సిఐ సత్యన్నారాయణ**

**హనుమాన్ జంక్షన్, జూలై 29 ( మనం న్యూస్):** కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆర్.గంగాధర్ రావు ఉత్తర్వులు మేరకు, గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాసరావు ఆదేశాలతో హనుమాన్ జంక్షన్ సిఐ కె వి వి ఎన్ సత్యనారాయణ పర్యవేక్షణలో వీరవల్లి సబ్ ఇన్స్పెక్టర్ మైనం శ్రీనివాసు మరియు సిబ్బంది తో మంగళవారం ఉదయం తేలప్రోలు సర్వీస్ రోడ్డు బండారిగూడెం గ్రామము కటింగ్ వద్ద వాహన తనిఖీ చేస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో గతంలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో పగలు,రాత్రి బైక్ దొంగతనలు, ఇంటి తాళాలు పగలగొట్టి అనేక నేరాలకు పాల్పడిన ముద్దాయిలయిన కాకినాడ కు చెందిన దేవ ప్రకాష్ , ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పెద్దప్రోలు అశోక్ కుమార్, విజయవాడకి వెందిన నాయిని ప్రభు కుమార్, తాడేపల్లి చెందిన వేము ప్రసన్న రాజు అను వారిని వీరవల్లి ఎస్ఐ మైనం శ్రీనివాస్ వారి సిబ్బంది సహాయంతో పట్టుకొని అరెస్ట్ చేసి కేస్ నమోదు చేసి నూజివీడు కోర్టు లో హాజరుపరిచారు. తిప్పనగుంట గ్రామంలో పగలు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం కేసులో దొంగలించబడిన బంగారపు వస్తువులు మొత్తం 16 గ్రాములు బంగారంనగదు 57,000 రూపాయలను వీరవల్లి సబ్ ఇన్స్పెక్టర్ పై ముద్దాయిల వద్ద నుండి స్వాదినపరుచుకొన్నారు. వారిని అరెస్ట్ చేసి, నూజివీడు కోర్ట్ లో హాజరు పరిచారు. ప్రజలు తమ ఇంటిని వదిలి ఇతర ప్రదేశములకు వెళ్తున్నప్పుడు, ఇంటికి ముందువైపు కాకుండా వెనుకవైపు తాళం వేసుకోవాలి. ఇంటిలో ఒక లైట్ వేసినట్లయితే , కొంత మేరకు దొంగతనాలను అరికట్టవచ్చును. బంధువుల ఇంటికి గాని ఇతర పనులు మిద ఇంటికి తాళం వేసినప్పుడు, మీ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో పెట్టుకోవలెను. బైకులు ఇంటి బయట ఆవరణంలో పార్క్ చేసిన్నపుడు , చైన్ లాక్, ఫ్రంట్ వీళ్ళ రాడ్ కి అనుసంధానం చేసి తాళాలు వేసుకోవాలి. చైన్ స్నాచింగ్ జరుగుతున్నవి కావున మహిళలు బంగారం వేసుకొని, ఒంటరిగా తిరగరాదని హెచ్చరించారు.

# 31 నుండి మూడు గ్రామాల్లో భూ రీ సర్వే

**ఉయ్యూరు జులై 29 (మనం న్యూస్):** ఈనెల 31 నుండి రెండు రోజులు పాటు మండలంలోని మూడు గ్రామాల్లో మూడో విడత భూముల రీ సర్వే చేపట్టనున్నట్లు మండల తాసిల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. కృష్ణాజిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని కాటూరు, కల్వపాముల, ముదునూరు గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించి భూహక్కుదారులు నిర్ణయిస్తామని, గ్రామసభల ద్వారా ప్రభుత్వ భూములు, గ్రామ సరిహద్దులు, వ్యవసాయ భూములు వాటి వివరాలు ప్రజలకు తెలియజేస్తారని చెప్పారు. 31వ తేదీ ఉదయం కాటూరు గ్రామంలోనూ మధ్యాహ్నం కల్వపాముల గ్రామంలోనూ ఆగస్టు ఒకటిన కాటూరు గ్రామంలోనూ ఈ సర్వే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. భూమి యజమానుల వివరాలు స్వార్జితమా పిత్రార్జితమా, కొనుగోలా, వాటి హద్దులు , తదితరాలను ఈ సర్వేలో క్రమబద్ధీకరిస్తారని, ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు గ్రామకంఠలు, తదితరాలను హద్దులు నిర్ణయించి గ్రామసభలో వెల్లడిస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వివక్ష లేకుండా సంక్షేమ పథకాల అమలు



**ఉయ్యూరు, జులై 29 (మనం న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు లో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో పథకాల అమలులో రాజకీయ,కుల,మత పరంగా వివక్ష చూపించేవారని కానీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం లో ఎటువంటి వివక్ష లేకుండా పథకాల అమలు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మెన్ పూలా ,కుద్దుస్ ,అఇఖి చైర్మెన్ కూనపరెడ్డి వాసు, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, సయ్యద్ అజ్మతుల్లా, రాజులపాటి ఫణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆయావార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# మండలి వెంకట కృష్ణారావు శత జయంతి చిహ్నం ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్

- **చిహ్నంలో దివిసీమ ఉప్పెన సహాయక చర్యలు, ప్రపంచ తెలుగు మహాసభలకు స్థానం**
- **ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును అభినందించిన రఘురామ**

**అవనిగడ్డ, జులై 29 (మనం న్యూస్):** దివిసీమ గాంధీ, ఆర్తజన బంధువు, దివిసీమ పునర్నిర్మాత అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల చిహ్నం (లోగో)ను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు మంగళవారం హైదరాబాదులో ఆవిష్కరించారు. ఆగస్టు 4వ తేదీ నుంచి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు ఏడాది పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల చిహ్నం (లోగో) తయారు చేయించారు. ఈ చిహ్నమును హైదరాబాదులో రఘురామ కృష్ణంరాజు చేతులమీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే దివిసీమ ఉప్పెన సహాయక చర్యలు, ప్రపంచ తెలుగు మహాసభలకు ఈ లోగోలో స్థానం కల్పించటం ద్వారా మండలి వెంకట కృష్ణారావు స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కలిగిందన్నారు. తండ్రి శత జయంతి వేడుకలు చేపట్టిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును రఘురామ కృష్ణంరాజు అభినందించారు.

# ముగిసిన మత్స్య శాఖ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

**మచిలీపట్నం, జులై 29(మనం న్యూస్):** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లాలో అమలవుతున్న తీరుపై మత్స శాఖ అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు.మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ, పీఎం ఎం ఎస్ వై పథకంలోని వివిధ పథకాలకు సంబంధించిన 83 మంది లబ్ధిదారుల దరఖాస్తులను కమిటీ ఏకగ్రీవ ఆమోదం చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి మత్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు అవసరమైన వలలు, ఐస్ బాక్సులు, మోపెడ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.సముద్ర తాబేళ్ల సంరక్షణకు సంబంధించిన 62 మెకనైజ్డ్ పడవలకు సంబంధించి 13 టర్టిల్ ఎక్స్ క్లూడర్ డివైస్ దరఖాస్తులను ఆమోదించామని తెలిపారు.ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి నాగరాజ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, మార్కెఫెడ్ డిఎం మురళీ కిషోర్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి మణిదర్ తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపూడిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు



**విజయవాడ రూరల్, జులై 29(మనం న్యూస్):** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని మంగళవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికి వర్తింప చేసిన సంక్షేమ పథకాలపై వాకబు చేశారు. పిల్లల విద్యాభ్యాసం గురించి ప్రశ్నించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేశారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను పలుకరించారు. స్వచ్ఛంధ్ర-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ల సొమ్ము రీ ఎంబర్స్ మెంట్ గురించి ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమల్లో ఉత్పన్నమయ్యే పలు సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ గొల్లపూడి మౌలా నగర్ లో నేడు పర్యటించి ముస్లిం సోదర సోదరీమణుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. వారంతా ఏడాది పాలనలో పథకాల అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ప్రజల బాగోగులు, సంక్షేమ పథకాల వర్తింపు గురించి నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని, ఇంకా వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు అమలు చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడం కోసం కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడానికి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం వేదిక అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సూపర్ సిక్స్ పథకాలను దశల వారిగా అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ కింద రైతు సోదరులకు త్వరలోనే పెట్టుబడి సాయం అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , గొల్లపూడి ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, స్థానిక ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పాళ్ళ గురుకుల పాఠశాలకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తాం

**చందర్లపాడు ,జులై 29 .(మనం న్యూస్):** మండలం లోని ముప్పాళ్ళ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో ఇటీవల జరిగిన ఒక ముఖ్యమైన కార్యక్రమం స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు మరియు కూటమి నేతలతో కలిసి పిఎం శ్రీ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల చర్యలకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ గురుకుల పాఠశాలను సందర్శించిన సందర్భాన్ని ఆమె గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పాఠశాలలోని ప్రతి విభాగాన్ని స్వయంగా తిరిగి పరిశీలించి, విద్యార్థినులతో సంభాషించారని, వారి విద్యా అవసరాలు, సౌకర్యాలపై ఆసక్తిగా చర్చించారని ఆమె తెలిపారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని ఆమె వివరించారు. పిఎం శ్రీ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఈ పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు లభించిన సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా గురుకుల పాఠశాలలో విద్యా నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, ఆధునిక సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తామని సౌమ్య హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందర్శనతో పాఠశాలకు లభించిన ప్రాధాన్యతను, అలాగే పిఎం శ్రీ శిలాఫలక ఆవిష్కరణతో విద్యా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.




# ఉద్యానవన శాఖ నూతన యాప్ అవగాహన

**మచిలీపట్నం, జులై 29 (మనం న్యూస్):** కలెక్టరేట్ కార్యాలయంలో మైక్రోసాఫ్ట్ సౌజన్యంతో డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సమావేశాన్ని కృష్ణాజిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి నిర్వహించారు. ఉద్యానవన శాఖ శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులకు ఫార్మర్ చార్ట్ యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయంపై అవగాహన కల్పించారు.కృష్ణా జిల్లా జిల్లా ఉద్యానాధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ, డిజిటల్ గ్రీన్ ప్రాజెక్టు లో 5000 మంది రైతులను భాగస్వామ్యం చేస్తూ,వాతావరణ సమాచారం, మార్కెట్ సమాచారం, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపై సలహాలు పొందే విధంగా ఫార్మర్ చార్ట్ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని, శాఖతో సమన్వయం పెంచి, రైతులు మరియు ఉద్యాన శాఖ మధ్య వారధిగా ఎఫ్ పి ఓ లు విధులు నిర్వహిస్తారని తెలిపారు.



# సంక్షేమ పథకాల కరపత్రాల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చందర్లపాడు, జులై 29. (మనం న్యూస్):** మండలం లోని ముప్పాళ్ళ గ్రామంలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్తో కలిసి ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.షెడ్యూల్ కులాల (ఎస్సీ) సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, తంగిరాల సౌమ్య ఎస్సీ కాలనీలోని ప్రజలతో సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆమె ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఆర్థిక సహాయ పథకాలు మరియు ఎస్సీలకు అందుబాటులో ఉన్న ఉచిత కోచింగ్ సౌకర్యాల గురించి తెలియజేశారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, బ్యాంక్ పరీక్షలు వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్న విషయాన్ని ఆమె ప్రత్యేకంగా తెలియ చేశారు. అలాగే, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అస్పృశ్యత నిర్మూలనకు సంబంధించిన చట్టాల అమలు, మరియు ఎస్సీ ఎస్టీలపై జరిగే అత్యాచారాల నివారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెషన్స్ కోర్టుల గురించి కూడా ఆమె గ్రామస్తులకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె అన్నారు .ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు .ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఈ పథకాల గురించి అవగతం చేసి, వారు వీటిని సద్వినియోగం చేసుకునేలా చేయడమే మా బాధ్యత,అని అన్నారు. గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ పథకాలను గ్రామస్థులకు చేరవేయడంలో సహకరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, వాటిని ఉపయోగించుకునేందుకు ఆసక్తి చూపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో మరియు పారదర్శక పాలనను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమం గ్రామస్థులకు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా, స్థానిక నాయకత్వం మరియు ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం చందర్లపాడు మండల నాయకులు కోట వీరబాబు, మేకల సుధాకర్ ఉన్నం నరసింహారావు గ్రామ సర్పంచ్, కూటమి నేతలు, మండల గ్రామ తెదేపా నాయకులు, గ్రామస్తులు తదితరులు తెలివిగా పాల్గొన్నారు.

# పంట కాలువలో మల వ్యర్థాలు




**మచిలీపట్నం, జులై 29,(మనం న్యూస్):** మచిలీపట్నం రోడ్డు రవాణా శాఖ కార్యాలయం ప్రక్క రోడ్డులో సెప్టిక్ ట్యాంకి క్లీన్ చేసిన మల వ్యర్థాలు వదలడాన్ని రైతులు తీవ్రంగా తప్పు పడుతున్నారు. పొలాల వద్ద ఎవరూ లేని సమయం చూసుకుని బహిరంగంగా పంట కాలువలోకి మల వ్యర్థాలు వదులుతున్నారని దాని వలన దుర్గంధం వస్తుందని ఆవేదన చెందుతున్నారు. తూకానికి వేయడానికి కూడా పనికిరాని వాహనాలను వినియోగిస్తున్న పట్టించుకొని రవాణా శాఖ అధికారుల కార్యాలయం దగ్గరే ఈ తంతు జరుగుతుంది. వ్యవస్థ ఎంత. నిద్రావస్థలో ఉందో అర్థం చేసుకోవచ్చని, ప్రజలు వాపోతున్నారు.

# విద్యార్థులకు యూనిఫాంలను అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జులై 29 మనం న్యూస్:** పట్టణంలోని బాలికల హైస్కూల్లో విద్యార్థులకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా అందించిన యూనిఫారాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ విద్యార్థినులకు అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెంలో గల జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 52 మంది విద్యార్థినులకు యూనిఫారాలను జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా యూనిఫామ్ లనుబహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ విద్యార్థులకు యూనిఫారం లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యలో ప్రోత్సాహం లభించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుతో ఎదగాలని మనందరి ఆకాంక్ష. ఇలాంటి సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయి అని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా మాట్లాడుతూ₹ - విద్యార్థుల భవిష్యత్ కోసం చిన్న సహాయం చేసినందుకు సంతోషంగా ఉంది. ప్రతి విద్యార్థి చదువులో మెరుగై సమాజానికి ఉపయోగపడాలని నా ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు,కౌన్సిలర్ గొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ పాఠశాల అధ్యాపక బృందంతదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిభిరం పోస్టర్ ఆవిష్కరణ




**జగ్గయ్యపేట జులై 29 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన సందర్భంగా ఆగస్టు 2వ తేదీన నిర్వహించనున్న ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం పోస్టర్లను జనసేన నేతలు ఆవిష్కరించారు. జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణ నందు ఆగష్టు 2వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం పోస్టర్ జనసేన నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగష్టు 2 వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ లోని ఉక్కు కళా వేదిక హల్ నందు విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం అలాగే, విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం నందు గుండె, నరాల,ఊపిరితిత్తులు,ఎముకలు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్లచే వైద్య సేవలు అందించబడును అని, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయబడునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

**మచిలీపట్నం, జులై 29,(మనం న్యూస్):** విద్యార్థులు తమ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు కాకూడదని మచిలీపట్నం సబ్ జైలు సూపరిండెంట్, పి. రమేష్ అన్నారు. మంగళవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు గల ఆదిత్య డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు, ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్న ఒక యువకుడు తాను చేసిన నేరానికి జైలు పాలై పశ్చాత్తాపంతో జైలులో గడపడం తాను కళ్ళారా చూస్తున్నాను అన్నారు. ర్యాగింగ్ పెనుభూతానికి విద్యార్థులు దూరంగా ఉండాలి అన్నారు. తమతో చదువుకునే వారందరిపై సోదర, సోదరీమణుల ప్రేమ చూపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ముదిగొండ శాస్త్రి, అసీం బేగ్, పి. వి. ఫణి కుమార్, ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, వెలి వెంటి నరసింహారావు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయ మహిళా పోలీస్, మట్టా ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత నాగేశ్వరావు జన్మదిన వేడుకలు

**మైలవరం, జులై 29 మనం న్యూస్:** స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మరియు వ్యవసాయ మాజీ మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు 79 వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు స్థానిక నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి, తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ కేక్ కటింగ్ జరిపించారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గంజాయిపై చిలకలపూడి పోలీసుల ఉక్కు పాదం

**మచిలీపట్నం, జులై 29(మనం న్యూస్):** కృష్ణాజిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం విశిష్ట కృషి చేస్తుంది. బందరు డిఎస్పీ సిహెచ్ రాజా ఆధ్వర్యంలో, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో మచిలీపట్నంలో గంజాయి నిర్మూలనకు విశిష్ట కృషి చేస్తున్నారు. క్లీన్ మచిలీపట్నం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందంతో అండర్ కవర్ ఆపరేషన్ జరుగుతూ గంజాయి ఆనవాలను నిర్మూలించే దిశగా కృషి చేస్తున్నారు.అంతేకాక వీరికి గంజాయి ఎక్కడ నుండి వస్తున్నది. ఎవరెవరికి విక్రయిస్తున్నది, ఏ ఏ మార్గాల ద్వారా రవాణా చేస్తున్నది అన్ని వివరాలను సేకరించి, ఫార్వర్డ్, బ్యాక్వర్డ్ లింకులను కూడా తెలుసుకొని వారిని కూడా త్వరలోనే అదుపులోనికి తీసుకుంటామని తెలిపారు. మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపిన, గంజాయిని వినియోగిస్తూ పట్టుబడిన, నిల్వలు కలిగి ఉన్న, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాక అవసరం మేరకు వారిపై పీడీయాక్ట్ కూడా అమలుపరచడం జరుగుతుందని డిఎస్పీ అన్నారు. గంజాయి నిర్మూలనకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ రహస్య సమాచారాన్ని సేకరిస్తూ గంజాయి విక్రేతల ఆటలకు కళ్లెం వేస్తున్నాము. గంజాయి విక్రయాలు జరిపిన, వినియోగించిన, రవాణాకు సహకరించిన, రవాణా చేసిన అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి కి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డిఎస్పీ తెలిపారు.



# పరిశ్రమల రాకకు ,వాటి అభివృద్ధికి అండగా ఉంటాం

- ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు
- శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట జులై 29 మనం న్యూస్:** జగ్గయ్యపేట నియోజకవర్గంలో పరిశ్రమలు రాక కు అలానే పరిశ్రమల అభివృద్ధికి వాటి వల్ల ప్రజలకు మేలు జరిగేలా ఎలాంటి సహకారమైన అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. కొనకంచి క్రాస్ రోడ్డు వద్ద గల పారామౌంట్ కర్మాగారం విషయంలో పెనుగంచిపోలుకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగారని పరిశ్రమను తాను నిర్వహించలేనని ఆ సంస్థ యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారంపై ఎమ్మెల్యే రాజగోపాల్ సీరియస్ గా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కొనకంచి క్రాస్ రోడ్ లో గల పారామౌంట్ కర్మాగారాన్ని సందర్శించారు.. ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యాలయాల పరంగా వచ్చిన ఇబ్బందులను పరిశీలించి వాటిని మరల పునరావృతం కాకుండా చూసుకుంటామని కంపెనీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు.పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ కుమార్ నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ తెలియజేశారు. మహాప్రస్థానం వాహనం ద్వారా ఉచిత అంతిమయాత్ర సేవలు, శివానంద ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆహారం, 700 కుటుంబాలకు ప్రత్యక్షంగా ఉపాధి, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు, విపత్కర పరిస్థితులలో నియోజకవర్గానికి సహకారం, ౘ4 పథకం ద్వారా 27 కుటుంబాలను దత్తత తీసుకోవడం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి సురేష్ అని అన్నారు. ఇటువంటి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిని ఇబ్బంది కలిగించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విషయంపై ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన నిర్మాణ పనులను ప్రారంభించమని ఉన్నత భావాలు కలిగిన సురేష్ కు తాము ఎప్పుడు భరోసాగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ తెలియజేశారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకునికి పి.హెచ్ .డి ప్రధానం



**మైలవరం జులై 29 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సి ఎస్ ఈ విభాగంలో అధ్యాపకులు శ్వౌత్ బొప్పూడి కి, వి ఐ టి - ఏపీ యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఎన్హాన్సింగ్ క్రాప యిల్ ప్రిడిక్షన్ విత్ హైబ్రిడ్ ఇంటెలేజెన్స్ అండ్ అడ్వాన్స్ ఫీచర్ సెలక్షన్ టెక్నిక్యూస్' అనే అంశం పై చేసిన పరిశోధనకు పి.హెచ్.డి ని ప్రధానం చేశారు. ఈ పరిశోధన షీలా జయచంద్రన్ విఐ టి - ఏపీ యూనివర్సిటీ పర్యవేక్షణలో జరిగింది. ఈ పరిశోధన లో వ్యవసాయంలో ఎంత దిగుబడి వస్తుంది అనేది డీప్ లెర్నింగ్ ఉపయోగించి అంచనా వేయబడుతుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎస్ నాగార్జున రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు శ్వౌత్ బొప్పూడి కి అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ



**మైలవరం జులై 29 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రకృతి క్లబ్ ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగం వారి ఆధ్వర్యంలోపచ్చదనాన్ని పెంపొందించే దిశగా విద్యార్థులచే కళాశాల ఆవరణలో వివిధ రకాల పూల మరియు ఓషధ మొక్కలను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ అడక్కుండానే ప్రకృతి మనకు ఎన్నో అందిస్తుంది. ఎన్ని ఇచ్చినా మనిషి మాత్రం ప్రకృతి పట్ల చాలా కౄరంగా వ్యవహరిస్తున్నారు. ప్రకృతి వనరులను మానవుడు ధ్వంసం చేస్తున్నారు. చెట్లకు ఎలా పడితే అలా నరికివేస్తున్నారు. దీని వల్ల కాలుష్యం విపరీతంగా పెరిగిపోతూ వున్నది. ఇప్పుడైనా ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా వుంది. ప్రకృతిని పరిరక్షించుకోవాలని తెలిపారు. నదీ జలాల, పారిశ్రామిక వాడల నుండి వెలువడే వ్యర్థాలను అరికట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , డీన్ అకాడమిక్స్ యమ్ .శ్రీనివాస రావు డీన్ ఆర్ డి ఎస్.పిచ్చి రెడ్డి, ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి టి. సత్యనారాయణ, ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్ షాహిదా నీలోఫర్, వి.భాగ్యలక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట జులై 29 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెం ప్రాంతంలో ఇటీవల జరిగినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి స్థానికులు తాగునీటి సమస్యను తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ ని ఆదేశించి పైప్ లైన్ ఏర్పాటు పనులు ఏర్పాటుకు ఆదేశించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ ఆదేశాలతో పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభమవగా, మంగళవారం ఎమ్మెల్యే రాజగోపాల్ స్వయంగా మిట్టగూడెం వద్ద పైప్ లైన్ వర్క్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, కౌన్సిలర్ కొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ, ఏలూరు క్రాంతి పాల్గొన్నారు.




# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన నందిగామ ఆర్డీవో



**జగ్గయ్యపేట జూలై 29 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలో నీ పలు ఎరువులు,పురుగు మందులు,విత్తనాలు అమ్మే దుకాణాలను నందిగామ ఆర్.డి.ఓ కె బాలకృష్ణ మంగళవారంఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాలలో స్టాక్ పాయింట్ ని,షాపు రెన్యువల్,ఈ పాస్ రికార్డులను తనిఖీ చేసారు.గ్రోమోర్ కంపెనీలో ఈ పాస్ లో అరటన్ను తేడాను గమనించారు.దానికి సంబంధించిన ఈ రోజు స్టాక్ అమ్మకం ఎంట్రీ చేయకపోవడంతో తేడా ఉన్నట్లు వెంటనే వాటిని కూడా ఈ పాస్ లో ఎక్కించాలన్నారు.శ్రీ ప్రియా ఫర్టిలైజర్స్ షాపులో కొన్ని కంపెనీలకు సంబంధించి అమెన్మెంట్ రెన్యువల్ లేకపోవడంతో వారిపై ఆయన ఆగ్రహించారు.ప్రతి ఫర్టిలైజర్స్ షాపులో డిఏపి,యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.వేరొకటి కొంటే డిఏపి,యూరియా అమ్ముతామని తెలియజేస్తే వారి పై చర్యలు తీసుకుంటా మనీ ఆర్డీవో హెచ్చరించారు.కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులు గురిచేస్తే మరియు అధిక ధరలతో అమ్మితే సహించేది లేదన్నారు.ఈ సంవత్సరం నుండి పర్యావరణం మరియు ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి 12% నానో యూరియా ని ఖచ్చితంగా రైతులకు అవగాహన కల్పించి అమ్మాలన్నారు.రైతులను ఇబ్బందులు గురిచేస్తే కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్.డి.ఓ కె బాలకృష్ణ, జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని,ఏం వరలక్ష్మి, జగ్గయ్యపేట ఆర్ఐ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు రిజర్వ్ అయిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎందుకు (ఎలా)మారుస్తున్నారు



**జగ్గయ్యపేట జులై 29 మనం న్యూస్ :** చరిత్రలో తొలిసారిగా జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ అయితే దానిని మార్చేందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారు ఎవరు సహకరిస్తున్నారు. నియోజకవర్గంలో స్థానిక అధికార పార్టీల నాయకులైన మీకు తెలియకుండానే జీవోలు మార్పు జరుగుతుందా అది సాధ్యమేనా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న )కూటమి నేతలను సూటిగా ప్రశ్నించారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) పాత్రికేయులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయిస్తూ జారీ చేసి న జీవో ను చూపారు. ఆ జీవో మరల మార్చారని వేరే పేరు తెరపైకి రావటం పై తీవ్ర అసంతృప్తిని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలో వేరువేరు పార్టీల నుంచి పోటీ చేసిన ఇప్పుడు కూటమి లో ఉన్న సీనియర్ నేత, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులునెట్టెం రఘురాం, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను లు వేరువేరు పార్టీల నుంచి ఒకరిపై ఒకరుపోటీ చేసి 45 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పోటీ చేసి ఎన్నికల్లో గెలుస్తూ జగ్గయ్యపేట ను పరిపాలించారని అన్నారు. ఎన్నికలు అనంతరం కూటమి అని పార్టీలు వేరైనా ఒక ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తూ ఒకే బ్యానర్ పై ముగ్గురు నేతలు చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నారని అన్నారు. ఈ ముగ్గురు నేతలు గతంలోఎన్నికలలో పోటీలు చేసినప్పుడు నియోజకవర్గంలోని ఎస్సీలు నేతల వెంట వారి విజయానికి కృషి చేశారని ఎన్నికల సమయంలో ఈ నేతలు తాముగెలిచినాక తప్పకుండా మీకు న్యాయం చేస్తామని, మంచి చేస్తానని వాగ్దానాలు చేయటం ఒక నేతగా తాను చూసానని విన్నానని ఇంటూరి చిన్న తెలిపారు. ముగ్గురు నేతల వద్ద పనిచేసిన అనుభవం ఉన్న తనకు ఇప్పటివరకు ఎస్సీలకు, ముస్లింలకు నియోజకవర్గంలో ప్రత్యేకంగా చేసినదేమిటో కనిపించడం లేదని అన్నారు. ఇప్పటివరకు ఎస్సీలు ముస్లింలకు నియోజకవర్గంలోని పదవులలో వైస్ చైర్మన్ మరియు ఉపాధ్యక్ష పదవులకే పరిమితం చేశారని వారిని రాజకీయంగా అంతకంటే ముందుకు వెళ్ళనివ్వరా అంటూ ప్రశ్నించారు. దేశ స్వతంత్రం వచ్చాక చరిత్రలో తొలిసారిగా యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ అయితే దానిని మార్చాలని చేసే ప్రయత్నాలలో కూటమి నేతల తెలియకుండానే జరుగుతుందా అని ప్రశ్నించారు. నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి నేతలకు తెలియకుండానే జీవోలు మారతాయా సాధ్యమేనా అంటూ ఇంటూరి చిన్న ప్రశ్నించారు. ఇప్పటికైనా నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని గత ఎన్నికలలో తమకు సహకరించిన ఎస్సీ సోదరులకు వచ్చిన అవకాశాన్ని వారికి సద్వినియోగం జరిగేలా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్సీలని చేయాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఇంటూరిచిన్న తెలిపారు.